నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
ఆదివారం మార్చి 24, 2024 www.navatelangana.com

పట్టణంలో ఫ్లాగ్‌మార్చ్



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో కేంద్ర భద్రతా బలగాలు, కామారెడ్డి పట్టణ పోలీసు సిబ్బంది సహాయంతో కామారెడ్డి పట్టణంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఓల్డ్ బస్టాండ్, ధర్మశాల, రామారెడ్డి చౌరస్తా, జెపిఎన్ రోడ్డు, పాంచరస్తా, బడే మజీదు, అంబేద్కర్ స్టాచ్, నిజాం సాగర్ ఎక్స్ రోడ్, కొత్త బస్టాండ్, అశోక్ నగర్ ఎక్స్ రోడ్, రైల్వే గేట్, సైలని బాబా కాలనీ, బతుకమ్మ కుంట మీదుగా తిరిగి రైల్వే స్టేషన్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజలలో ఉన్నటువంటి అభద్రతా భావాన్ని తొలగించి, మేమున్నాము అనే భరోసా కల్పించడం కోసం, అదేవిధంగా రాబోవు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలనే ఉద్దేశంతో నిర్వహించినట్టు తెలిపారు.

కోనసముందర్ సొసైటీకి తాళం వేసిన రైతులు



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోన సముందర్ సింగిల్ విండోలో భారీ అక్రమాలు జరిగాయని పేర్కొంటూ రైతులు విండో కార్యాలయానికి తాళం వేశారు. శనివారం విండో చైర్మన్ సామా బాపురెడ్డి అధ్యక్షతన మహాజన సభను నిర్వహించారు. సభకు హాజరైన రైతులు విండో కార్యదర్శి రాజేశ్వర్ చదివి వినిపించిన లెక్కలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా విండోకు కమీషన్ల రూపంలో వచ్చిన డబ్బుల విషయంలో సరైన లెక్కలు చూపడం లేదని, సుమారు కోటి రూపాయల వరకు అక్రమాలు జరిగాయని రైతులు కార్యదర్శిని నిలదీశారు. సరైన లెక్కలు చెప్పకుండా పొంతన లేని సమాధానం చెప్పడంతో ఆగ్రహించిన రైతులు సొసైటీ కి తాళం వేశారు. సీఈఓ ని సస్పెండ్ చేసే వరకు తాళం తీయమని స్పష్టంచేశారు. అనంతరం విండో చైర్మన్ సామా బాపురెడ్డి, డైరెక్టర్లు రైతులతో కలిసి జిల్లా సహకార సహకార అధికారికి ఫిర్యాదు చేశారు. గతంలో విండో లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని కోరారు.

అనుమతి లేకున్నా.. అడ్మిషన్‌లు

- కార్పోరేట్ కాలేజీల బ్రాంచ్‌ల లీలలు
- బిల్డింగ్ నిర్మాణాలు పూర్తికాకున్నా రెండునెలల ముందు నుంచే అడ్మిషన్‌లు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తమకు అనుమతి లేకున్నా.. పలు కార్పోరేట్ కాలేజీలు అడ్మిషన్‌లు ప్రారంభించాయి. కాలేజీకి వసతులు లేకున్నా.. బిల్డింగ్ నిర్మాణం పూర్తికాకున్నా.. రెండుమూడు నెలల నుంచి అడ్మిషన్‌లు స్వీకరిస్తుండటం గమనార్హం. ఇతర బ్రాంచ్‌లలో వచ్చిన ఫలితాలను చూపిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను బోల్తా కొట్టిస్తున్నారు. తీరా అడ్మిషన్ పొందిన తర్వాత.. కాలేజీకి పర్మిషన్ రాకపోతే.. ఆయా విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది. ఇలాంటి వాటి పట్ల అధికారులు కఠినంగా వ్యవహరించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఇంటర్ కాలేజీలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. పలు కార్పోరేట్ సంస్థలు సైతం తమ బ్రాంచ్‌లను ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నాయి. ఇంత వరకు బాగానే ఉన్నా.. అనుమతులు లేకుండానే యథేచ్ఛగా అడ్మిషన్‌లు తీసుకుంటున్నాయి. ఇక్కడే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. కాలేజీ భవన నిర్మాణం పనులు కొనసాగుతుండగానే అడ్మిషన్‌లు పొందుతున్నాయి. నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టి, అర్హత కలిగిన అధ్యాపకులను నియమించాల్సి ఉంటుంది. దీంతో పాటు ఇతర నిబంధనలకు అనుగుణంగా కాలేజీ ఉంటేనే అనుమతి లభిస్తుంది. తీరా అడ్మిషన్ పొందిన తర్వాత పర్మిషన్ రాకపోతే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఇక్కట్లు పడే అవకాశం ఉంది. ఇక్కడ పర్మిషన్ రాకుంటే.. ఇతర బ్రాంచ్ నుంచి వారిని అడ్మిషన్ తీసుకొని తరగతులు నిర్వహించే అవకాశం ఉంది.



నిర్మాణం పూర్తికాకుండా, అనుమతులు లేకుండానే అడ్మిషన్‌లు ప్రారంభించిన ఓ కాలేజీ

డిస్కౌంట్‌తో అడ్మిషన్‌లు..

పలు కాలేజీల తీరు విస్తుగొలుపుతుంది. నెలల ముందు అడ్మిషన్ తీసుకుంటే భారీగా డిస్కౌంట్ ఆఫర్ చేస్తున్నాయి. జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలాఖరులోగా అడ్మిషన్ తీసుకుంటే ఒకలా, ఫలితాలు వచ్చిన తర్వాత అడ్మిషన్ తీసుకుంటో మరోలా ఫీజులు నిర్ణయించాయి. ముందస్తు అడ్మిషన్ తీసుకుంటే.. ఒకవేళ విద్యార్థి పదోతరగతి పరీక్షల్లో ఫెయిల్ అయితే.. ఫీజు తిరిగి చెల్లించేందుకు సవాలక్ష కొర్రీలు పెట్టే అవకాశం ఉంది. ఏదైనా సమస్య వస్తే కాలేజీల మెయిన్ బ్రాంచ్‌కు సంప్రదించాలని తప్పించుకునే అవకాశం ఉంది. ఇలాంటి వాటి పట్ల ఇంటర్ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలకు కాలేజీలో అడ్మిషన్ తీసుకునే క్రమంలో పర్మిషన్ ఉందా అని తెలుసుకోవాలని సూచిస్తున్నారు. పర్మిషన్ లేని కాలేజీల్లో అడ్మిషన్‌లు తీసుకుంటే ఇబ్బందులు పడే అవకాశం ఉందని, కావున జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

ఆల్‌ఫోర్స్ కాలేజీకి గుర్తింపు లేదు : డీఐఈవో

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాదులో ఆల్‌ఫోర్స్ జూనియర్ కళాశాలకు బోర్డ్‌ఆఫ్ ఇంటర్మీడియట్ నుంచి ఇంతవరకు ఎలాంటి గుర్తింపు లేదని జిల్లా ఇంటర్ విద్య అధికారి రఘురాజ్ శనివారం తెలిపారు. పలు విద్యార్థి సంఘాల ఫిర్యాదు మేరకు తాము పరిశీలన చేశామన్నారు. ఇంతవరకు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్, జిల్లా ఇంటర్ విద్యా కార్యాలయం, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్‌లకు అనుమతి ఇవ్వలేదని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ షెడ్యూలు విడుదల అయిన తర్వాత గుర్తింపు పొందిన కళాశాలలో మాత్రమే చేర్పించాలని స్పష్టం చేశారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు ఎలాంటి ప్రకటనలకు మోసపోరాదని జిల్లా ఇంటర్ విద్య అధికారి స్పష్టం చేశారు.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

ప్రతిపక్షాల గొంతు నొక్కి అధికారం కోసం బీజేపీ ఆరాటం

- వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన
- హిట్లర్‌కు పట్టిన గతే మోడీకి పడుతదని హెచ్చరిక

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రతిపక్షాల గొంతును నొక్కి అడ్డదారుల్లో ఎన్నికలలో అధికారం కోసం బిజెపి ప్రయత్నం చేస్తుందని వామపక్ష నాయకులు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరిని నిరసిస్తూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడారు. బిజెపి పట్ల వస్తున్న వ్యతిరేకతను దృష్టి మరల్చటానికి, ఎన్నికల్లో తిరిగి అధికారం పొందటానికి కేంద్ర ప్రభుత్వం.. సిబిఐ, ఈడి, ఇన్‌కం ట్యాక్స్ వంటి స్వతంత్ర సంస్థలను స్వేచ్ఛగా పనిచేసుకోనివ్వకుండా ప్రతిపక్షాల పైన అవినీతి ఆరోపణల పేరుతో దాడులు చేస్తూ ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కుతుందని దుయ్యబట్టారు. ఆ సంస్థలను అడ్డం పెట్టుకొని అరెస్టులు చేస్తూ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని వారు ఆరోపించారు. ఎన్నికల ముందర జార్ఖండ్ ముఖ్యమంత్రిగా ఉన్న హేమంత్ సోరేన్ అదేవిధంగా ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌ను, బీఆర్ఎస్ నాయకురాలు కవితను అదేవిధంగా ఇతర ప్రతిపక్షాలకు చెందిన డీఎంకే నాయకులను అరెస్ట్ చేసినట్టు మండిపడ్డారు. అవినీతి పరులైన నాయకులు బిజెపి పంచన చేరితే వారి పైన ఎటువంటి చర్యలు ఉండటం లేదని వారన్నారు. ప్రజాస్వామ్య ఎన్నికల్లో పోరాడి విజయం సాధించాలి తప్ప ప్రతిపక్షాలను లేకుండా చేయాలనుకోవడం అవివేకం అవుతుందని అన్నారు.

గతంలో హిట్లర్ తన ఏక చక్రాధిపత్యం ద్వారా గుత్తాధిపత్యాన్ని సాధించాలని ప్రయత్నించి ఏ విధంగా అయితే ప్రజా తిరస్కరణకు గురయ్యారో ఇప్పుడు నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కూడా ప్రజల తిరస్కరణకు గురికావాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను పెట్టుబడిదారుల అనుకూల విధానాలకు వ్యతిరేకంగా తగిన గుణపాఠం చెప్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వెంకటేష్, సూరి, సుజాత, అనిల్, విగ్నేష్, మహేష్ సిపిఐ నాయకులు నర్సింగరావు, రఘురాం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ప్రభాకర్ ,దేవరం, సుధాకర్, సురేష్, సాయ గౌడ్ ,న్యూ డెమోక్రసీ నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

ఓడిపోతామనే భయంతో సోషల్‌మీడియా ఖాతాల ఫ్రీజ్

కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన



నోటికి నల్లగుడ్డాలు కట్టుకొని నిరసన చేపట్టిన నాయకులు

నవతెలంగాణ-దోమకొండ

ఓడిపోతామనే భయంతో బీజేపీ ప్రభుత్వం.. కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ సోషల్‌మీడియ ఖాతాలను ఫ్రీజ్ చేసిందని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. బీజేపీ తీరుకు నిరసనగా బీబీపేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూతరి రమేష్ ఆధ్వర్యంలో శనివారం నోటికి గుడ్డ కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ, ఎన్ఎస్‌యుఐ సోషల్ మీడియా ఖాతాలను నిలిపివేయడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లు గారి మహేష్ యూత్ నాయకులు అరుణ్ శీను మ్యాదరి స్వామి రాజు కర్ణాకర్ రాజు గంగాధర్. నాయకులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన న్యాయవాది అమృత రావు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కోలా శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యక్షులుగా చింతల గోపి, ప్రధాన కార్యదర్శిగా బండారు సురేందర్ రెడ్డి, అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా మోహన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సలీం, సందీప్ రెడ్డి,ఆన్సర్ అలీ,షబానా,కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనట్టు ఆయన తెలిపారు. ఈ ఎన్నికల కోసం ఈ నెల 16న నోటిఫికేషన్ జారీ అయిందనీ ఈ పోస్టులకు గాను ఒకటే నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ కార్యవర్గం ఒక సంవత్సరం పాటు కొనసాగుతున్నదన్నారు.

భగత్ సింగ్ జీవిత చరిత్రను కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్ర

- మతరాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటమే భగత్‌సింగ్‌కు నివాళి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్

నవతెలంగాణ-వర్ని

'23 ఏళ్ల వయసులోనే బ్రిటీష్ సామ్రాజ్యవాదుల దాస్య శృంఖలాల నుండి భారతదేశం విముక్తి కోసం చిరునవ్వుతో ఉరికంబాన్ని ముద్దాడిన యువకిశోరాలు భగత్ సింగ్, రాజ గురు, సుఖదేవ్. వారి పోరాట చరిత్రను కనుమరుగు చేసి మతం పేరుతో ప్రజలను విడగొట్టి రాజకీయ అధికారాన్ని కొనసాగించాలని చూస్తున్న బిజెపిని గద్దె దింపడమే భగత్ సింగ్, రాజ గురు, సుఖ దేవ్‌కు అర్పించే నిజమైన నివాళి అవుతుందని' తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్ పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా మోస్రా మండలంలోని గోవూర్‌లో శనివారం వర్ధంతి సభ నిర్వహించారు. సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం జాతీయ ఉద్యమంలో పాల్గొన్న నాయకుల జీవిత చరిత్ర పాఠ్యాంశాల నుండి తొలగించటానికి కుట్ర చేస్తున్నదని, అందులో భాగంగానే కర్ణాటక ప్రభుత్వం భగత్ సింగ్ పాఠ్యాంశాన్ని తొలగించిందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతిలో నుండి పోరాడి సాధించుకున్న దేశ సంపద, అడవులు, నదులు, ప్రభుత్వ రంగ సంస్థలైన విమానాశ్రయాలు, రైల్వేలు, ఎల్ఐసి, బీమా, రోడ్లు వంటి వాటిని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అప్పగించిందని, రైతుల చేతిలో ఉన్న సాగు భూములను అప్పగించడం కోసం కొత్త చట్టాలను తీసుకొచ్చే ప్రయత్నం చేసిందన్నారు. రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులను హరించి వేస్తుందన్నారు. మూడోసారి అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లను తీసివేస్తామని బహిరంగంగానే ప్రకటన చేయడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ముస్లింలకు తప్ప మిగతా వారికి మత ప్రాతిపాదిక మీద పౌరసత్వం ఇవ్వడానికి సిఏఏ చట్టాన్ని తెచ్చిందని అన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకిక తత్వానికి పెను ప్రమాదం ఏర్పడిందన్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఫెడరల్ వ్యవస్థకు విఘాతం కలిగించే అంశం అన్నారు. మూడోసారి మోడీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని ఎత్తివేసే ప్రమాదం ఉంది అన్నారు. రాజ్యాంగం స్థానంలో మను ధర్మ శాస్త్రాన్ని ప్రవేశపెడ తామని ఆర్ఎస్ఎస్ నాయకులు బహిరంగం గానే చెబుతున్నారని అన్నారు. కుల మత భావజా లాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో బీజేపీని అధికారంలో నుండి గద్దె దింపడానికి ప్రజలందరూ ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్రాములు మాట్లాడుతూ... బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తున్నది. 70 శాతంగా ఉన్న ఉపాధి కూలీలు, వ్యవసాయ కార్మికులు ఓటు వేస్తేనే ఈ ప్రభుత్వాలు ఎన్నికవుతున్నాయన్న సంగతి మరిచిపోయి కార్పొరేట్ సంస్థలకు కొమ్ముగాస్తూ ఓటేసి గెలిపించిన శ్రామిక జనాన్ని దొంగలుగా చూస్తున్న వైనం బిజెపి ప్రభుత్వంలో కనిపిస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యేశాల గంగాధర్, సీఐటీయూ జిల్లా నాయకులు నన్నే సాహెబ్, సంఘం జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మి, నాగుల గోవర్ధన్, జి శంకర్, బొర్రా గంగాధర్, బొర్ర సత్యనారాయణ పాల్గొన్నారు.



జోహార్లు అర్పిస్తున్న నాయకులు

జీపీ సిబ్బందికి దుప్పట్లు, వంట సామగ్రి అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సిబ్బందికి శనివారం రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా వంట సామాగ్రి, దుప్పట్లు అధ్యక్షులు డాక్టర్ లింబాద్రి, కన్వీనర్ రంగు రవీందర్, మాజీ సర్పంచ్ దండ బోయిన సంజీవ్ అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది.. రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గణిత పరీక్ష ప్రశాంతం

కొనసాగుతున్న పదోతరగతి పరీక్షలు.. పలువురు గైర్హాజరు



కామారెడ్డిలో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పదవ తరగతి పరీక్షలలో ప్రశాంతంగా 3 రోజు పరీక్ష నిర్వహించినట్టు జిల్లా విద్యాధికారి ఎన్వి దుర్గాప్రసాద్ తెలిపారు. జిల్లా మొత్తం 141 పరీక్ష కేంద్రాలలో 22,135 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 22,081 మంది విద్యార్థులు పరిక్షకు హాజరయ్యారు. 54 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. డీఈవో 9 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయగా,డిస్టిక్ లెవెల్ అబ్జర్వర్ 07, ఫ్లయింగ్ స్క్వాడ్ 48 పరీక్ష కేంద్రాలను తనిఖీలు నిర్వహించినట్టు తెలిపారు. ఏ ఒక్కరు పరీక్ష కేంద్రానికి ఆలస్యంగా హాజరు కాలేదని, ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ కేసు నమోదు కాలేదని తెలిపారు.

కామారెడ్డి : కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా శనివారం పదోతరగతి పరీక్షల్లో మ్యాథమెటిక్స్ పరీక్షలు నిర్వహించారు. 11962 హాజరు కావలసి ఉండగా, 11939 మంది విద్యార్థులు హాజరై, 23 గైర్హాజరు అయినట్టు విద్యాశాఖాధికారి రాజు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నట్టు తెలిపారు. పలు కేంద్రాలను తనిఖీ చేస్తున్నట్టు తెలిపారు.

బాల్కొండ : మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. శనివారం నిర్వహించిన గణితం పేపర్‌కు మండల పరిధిలో ఉన్న 3 పరీక్ష కేంద్రాల్లో 488 మందికి గాను 488 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. కిసాన్‌నగర్, బాల్కొండ జడ్పీహెచ్ఎస్ కేంద్రాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాలను పరీక్షల పర్యవేక్షణ అధికారి బట్టు రాజేశ్వర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఈవో

రామారెడ్డి : మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని శనివారం జిల్లా విద్యాధికారి రాజు తనిఖీ చేశారు. మండలంలో గణిత శాస్త్ర పరీక్షకు ఉప్పల్ వాయిస్ సెంటర్లో 153, రెడ్డిపేట్ సెంటర్లో 165 మంది 100 శాతం పరీక్షకు మాజరు కాగా.. రామారెడ్డిలో 185 మంది విద్యార్థులకు 184 మంది హాజరై, ఒకరు గైహాజరైనట్లు ఎంఈఓ యోసెఫ్ తెలిపారు.

జోరుగా ఐపీఎల్ బెట్టింగ్

- అంతా ఫోన్‌లలోనే రాయబారం
- పల్లె, పట్టణం తేడా లేకుండా బెట్టింగ్
- బంగారం, డబ్బులు పోగొట్టుకుని రోడ్డున పడుతున్న యువకులు



నవతెలంగాణ-భిక్కనూర్

ఐపీఎల్ సీజన్ స్టార్ట్ అయింది. దీంతో పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా గ్రామాల్లో జోరుగా బెట్టింగ్ మొదలైంది. ఒకటికి రెండు, రెండుకు నాలుగు, నాలుగుకు 10 రేట్లు బెట్టింగ్‌లో డబ్బులు సంపాదించు కోవచ్చు అని యువకులు బెట్టింగ్ లకు బానిసవుతున్నారు. చేతిలో డబ్బులు లేకున్నా ఫోన్ ఉంటే చాలు అంతా వాట్ సప్ చాటింగ్ లోనే బెట్టింగులు. గతంలో ఒక దగ్గర కూర్చొని బెట్టింగ్ నిర్వహించే యువకులు ప్రస్తుతం డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించుకొని బెట్టింగ్ లకు పాల్పడుతున్నారు. చేతిలో డబ్బులు లేకుంటే బంగారం, వెండి ఇతర విలువైన వస్తువులు ఇంట్లో నుండి తీసుకువచ్చి బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఐపీఎల్ సీజన్ మొదలవగానే పోలీసులు పకడ్బందీగా నిఘా ఏర్పాటుచేసి యువత బెట్టింగ్‌లకు బానిసవ్వకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలు బెట్టింగ్‌లకు పాల్పడకుండా ఓ కంట కనిపెడుతూ ఉండి చూసుకోవా ల్సిన బాధ్యత ఉందని పోలీసులు సూచిస్తున్నారు. ఐపీఎల్ సీజన్ మొదలవగానే పిల్లలు ఏం చేస్తున్నారు, ఎటు వెళ్తున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు అనే పూర్తి సమాచా రం పిల్లల తల్లిదండ్రులు గమనించాలని బెట్టింగ్‌లకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందజేసి సహకరిం చాలని పోలీసులు కోరుతున్నారు. ఎక్కడైనా బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్టు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీసులు సూచిస్తున్నారు.

అధికారి మారినా.. నెంబర్ మార్చలే

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా ఆస్పత్రిలో సూపరింటెండెంట్‌లు మారినా.. ఫోన్ నెంబర్‌లు మాత్రం మారడం లేదు. ఏదైనా ఘటన చోటుచేసుకున్నప్పుడు రోగులు సంప్రదించేందుకు ప్రయత్నిస్తే.. గతంలో పని చేసిన అధికారి నెంబర్ ఉండటంతో సదరు అధికారిని సంప్రదించే వీలులేకుండా పోతోంది. గతంలో ఇక్కడ సూపరింటెండెంట్‌గా పనిచేసిన అజయ్ కుమార్ ఇక్కడ నుండి బదిలీ అయి హైదరాబాదుకు వైద్య విధాన పరిషత్ కమిషనర్‌గా వెళ్లారు. అయినా నేటికి ఆయన ఫోన్ నెంబర్ దర్శనమిస్తుంది.

ఏదైనా పనిమీద రోగులు, రోగుల బంధువులు ఫోన్ చేస్తే తాను బదిలీ అయి రెండేండ్లు కావొస్తున్నట్టు సమాచారం వస్తుందని రోగులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా స్పందించి కొత్తగా వచ్చిన సూపరింటెండెంట్ ఫోన్ నెంబర్ అక్కడి బోర్డులో ఏర్పాటు చేయాలని రోగుల బంధువులు కోరుతున్నారు.



నెంబర్‌ను మార్చని బోర్డు

చెత్తతో నిండిన మురికి కాలువలు

పట్టించుకోని ప్రత్యేక అధికారి.. గ్రామపంచాయతీ సిబ్బంది

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని పోచారం తండా గ్రామ పంచాయతీలో మురికి కాలువల్లో మురికి చెత్త చెదరంతో నిండిపోవడంతో దర్వాసన వెదజల్లుతుంది. దీంతో అటుగా వెళ్తున్న గ్రామస్తులు ముక్కు మూసుకోవాల్సిందే. మురికి కాలువల్లో చెత్త పేరుకుపోయినా నెలల తరబడి చెత్తను తొలగిచడం లేదని స్థానికులు ఆరోపిస్తుఆన్నరు. చెత్తసేకరించే ట్రాక్టర్ ఉన్నా.. నెలకోసారి తీసుకొస్తుండటంతో ఎక్కడి చెత్త అక్కడ దర్శనమిస్తుంది. మురికి కాలువల్లో చెత్తనిండిపోవడంతో దోమలకు ఆవాసం అవుతుందని, దీంతో రోగాలు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. ఇప్పటికైనా ప్రత్యేకాధికారులు, సెక్రెటరీ స్పందించి మురికి కాలువలను శుభ్రం చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.




పేరుకుపోయిన చెత్తాచెదారంతో నిలిచిన మురుగు

ఘనంగా పోచమ్మ ఆలయం వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-బోధన్

పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో గల పోచమ్మ ఆలయం వార్షికోత్సవ వేడుకలను శనివారం కాలనీ వాసులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ తూము పద్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీవాసులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు షేక్ బాబు, సుధాకర్, దత్తు, ఇస్మాయిల్, కౌన్సిలర్ శరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివాదస్పద భూమి పరిశీలన


భూమిని పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని పలు వివాద భూముల్లో ఒకటైన సర్వేనెంబర్ 1333 సర్వేగల భూమిని ఆర్డీవో రాజాగౌడ్, బాల్కొండ తహశీల్దార్ శ్రీధర్ శనివారం పరిశీలించారు. గత కొన్ని రోజులుగా 1333లో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే గంధం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరుగుతున్న సర్వే తీరుపై ఆర్డిఓ ఆరాతీశారు. డిప్యూటీ తహశీల్దార్ వినోద్, సర్వేయర్ జవహర్ తదితరులున్నారు.

లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలి


లైబ్రరీలో పుస్తకాలు చదువుతున్న పలువురు

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం (లైబ్రరీ)ని నిరుద్యోగులు, పాఠకులు సందర్శించి కావలసిన పుస్తకాలను చదివి లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలని సాలూర గ్రామపెద్దలు, పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు ఇల్తెపు శంకర్, బుద్దె రాజేశ్వర్ అన్నారు. శనివారం వారు లైబ్రరీని సందర్శించి అందులో ఏర్పాటు చేసిన పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైబ్రరీలో గొప్ప గొప్ప రచయితలు రాసిన సాహిత్య పుస్తకాలు, గ్రంథాలు అందుబాటులో ఉన్నాయని, అలాగే భారతదేశ చరిత్ర, తెలంగాణ చరిత్ర, రాజకీయాలపై పుస్తకాలు, కంప్యూటర్ నాలెడ్జి, తెలుగు, ఇంగ్లీష్‌లో పోటీ పరీక్షల పుస్తకాలు ఉన్నాయని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సాలూరలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం నేటి నిరుద్యోగ యువతకు, పుస్తక ప్రియులకు అందుబాటులో ఉండడం శుభపరిణామమని వారు అన్నారు. లైబ్రరీని సందర్శించిన వారిలో గ్రామ పెద్దలు వసంత్ కుమార్, రాజ్‌పటేల్, సింగడి పాండు, గాండ్ల రాజేశ్వర్, షేక్ నజీర్ ఉన్నారు.

అన్నదాతలకు అండగా నిలుస్తాం

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మోపాల్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయంగానికి పూర్తి సహకారం అందించడంతో పాటు అన్నదాతలకు అండగా నిలుస్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మోపాల్ సహకార సంఘం నూతన చైర్మన్‌గా ఎన్నికైన గంగారెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపతిరెడ్డి హాజరై మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు వ్యవసాయానికి అనేక సేవలు అందించే సొసైటీలను బలోపేతం చేయడానికి కృషి చేస్తామని చెప్పారు. త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఖరీఫ్ సీజన్ వడ్ల సేకరణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 100 రోజుల్లోనే గత ప్రభుత్వ అవినీతిని బయట పెడుతూ, అసలైన ప్రజా పాలన అందిస్తుందని వివరించారు. అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా, తమ ప్రభుత్వంపై ఎంత దుష్ప్రచారం చేసిన ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం తమ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

నూతన చైర్‌పర్సన్ దంపతులకు సన్మానం


చైర్‌పర్సన్ దంపతులను సన్మానించిన పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్‌ను లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ అధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించినట్టు అధ్యక్షులు గుజరాతి ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా అయప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ.. పట్టణంలోని అన్ని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. అనంతరం లయన్స్ గ్రీన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేధన్ గుజరాతి మాట్లాడుతూ పట్టణంలోని ట్రాఫిక్ సమస్యలు, రోడ్ల పరిశుభ్రత, డ్రయినేజీ వ్యవస్థ, పచ్చని చెట్ల పెంపకం, పట్టణ సుందరీకరణ లాంటి సమస్యలపై దృష్టి సాధించి అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ గ్రీన్ కార్యదర్శి ఆల్జాపూర్ రాజేష్, మాజీ అధ్యక్షులు చేపూర్ గణేష్, సభ్యులు లీడర్ శ్రీనివాస్, నసీరుద్దీన్, వేణు, సంతోష్, సాయివర్మ, కోడె స్వామి, సీనియర్ సిటిజన్ విభాగం అధ్యక్షులు దొండి నారాయణ్ వర్మ, సభ్యులు అల్జపూర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పదవ పరీక్షలకు
ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, నీలా జిల్లా పరిషత్ పాఠశాల పరీక్ష కేంద్రంలో శనివారం జరిగిన పరీక్షకు ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ గణేష్ రావు తెలిపారు. పరీక్ష ప్రారంభం నుంచి దూపల్లి జిల్లా పరిషత్ పాఠశాల నుంచి ఒక అమ్మాయి డేంగితో బాధపడుతూ పరీక్షలకు గైరాజరు కాగా.. నీలా జిల్లా పరిషత్ పాఠశాల పరీక్ష కేంద్రంలో మరో విద్యార్థినీ పరీక్షకు హాజరయ్యారని ఆయన పేర్కొన్నాడు. తెలుగు పరీక్ష రోజున అమ్మాయి తండ్రి మృతి చెందగా, తెలుగు హిందీ ఇంగ్లీష్ పరీక్షలను రాసిన ఆమె ఈరోజు పరీక్షలకు గైర్హాజరైందని ఆయన తెలిపారు.

స్కూళ్లల్లో హోలీ వేడుకలు

- ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు

నవతెలంగాణ-విలేకరుల బృందం

నిజామాబాద్ జిల్లాలోని పలు గ్రామాల్లో గల ప్రయివేటు పాఠశాలల్లో హోలీ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు.

నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్యనగర్‌లో గల ఫ్యూచర్ లైన్ స్కూల్లో శనివారం హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న మాట్లాడారు. హోళీ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, నృత్యాలు చేస్తూ పండుగను జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు సుమలత, మంజుల, గౌతమి, సంధ్యరాణి పాల్గొన్నారు.

కృష్ణవేణి హైస్కూల్‌లో హెూలీ సంబురాలు..

బాల్కొండ : మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో హెూలీ సంబురాలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు హెూలీ పండుగ విశిష్టత గురించి ఉపాధ్యాయులు వివరించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు వివిధ రకాల రంగులతో హోలీని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కోటగిరి భానుచందర్, ఆకుల లక్ష్మణ్, ప్రిన్సిపాల్, విజయ్ కర్తన్, సూపర్వైజర్ బి.రాజేందర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

స్మైల్ పాఠశాలలో..

ఆర్మూర్ : పట్టణంలోని స్మైల్ ద స్కూల్లో ఫ్రీ హెూలీ సెలబ్రేషన్స్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ వైట్ డ్రెస్ వేసుకొని నేచురల్ కలర్స్‌తో అందరూ ఘనంగా హెూలీ జరుపుకున్నారు. చిన్నారులు ఒకరికొకరు రంగులు పూసుకుంటూ ఆనందంగా గడిపారు. వివిధ పాటలకు డాన్సులు చేస్తూ ఉల్లాసంగా రంగులు చల్లుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షబానా గౌహర్, ఉపాధ్యాయినీలు సింధూర, సవిత, విమల, సరిత, స్వప్న సంతోషిని, రోజా, శ్రావణి, సరిత, ప్రసన్న, సింధుజ, రవళి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జెంటిల్‌కిడ్స్ పాఠశాలలో..

పట్టణంలోని జెంటిల్ కిడ్స్ పాఠశాలలో హెూలీ


నిజామాబాద్ సిటీ: ఫ్యూచర్ లైన్ స్కూల్‌లో హోలీ ఆడుతున్న చిన్నారులు..


కమ్మర్‌పల్లిలో...

పండుగ సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లయన్ గుజరాతి ప్రకాష్ మాట్లాడుతూ.. హెూలీ పండుగ అతి ప్రాచీనమైన పండుగ అని అన్నారు. మనిషిలోని చెడు ప్రవర్తనను అంతం చేసి మంచిని పెంచే పండుగని ఈ హెూలీ పండుగ గొప్పదనాన్ని గురించి పిల్లలకు వివరించారు. ఈ హెూలీ పండుగలో భాగంగా పిల్లలందరూ రంగులను ఒకరిపై ఒకరు చల్లుకొని ఆటపాటల నడుమ ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లతా, అధ్యాపక బృందం శాంతిని విద్యార్థులు పాల్గొన్నారు.

లిల్లీపుట్ పాఠశాలలో..

పట్టణంలోని లిల్లీపుట్ పాఠశాలలో హెూలీ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆటపాటలతో ఎంతో సందడి చేశారు. పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ భారత దేశంలో అతి ముఖ్యమైన పండుగ హెూలీ అని ఇది రెండు రోజులు జరుపుకుంటారని మొదటి రోజున సాయంత్రం హోలిక దహనం చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాస్, ఉపాధ్యాయ బృందం చిన్నారులందరు పాల్గొన్నారు.

కిడ్స్ పార్క్ స్కూల్లో..

సిరికొండ : మండల కేంద్రంలో గల కిడ్స్ పార్క్ స్కూల్లో హెూలీ పండగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఒకరికొకరు రంగులు పూసుకుంటూ హెూలీ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ ఆసిఫ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణవేణిలో..

కమ్మర్‌పల్లి : మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో హెూలీ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తీరొక్క రంగులతో ఒకరి మీద ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ హెూలీ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ హెూలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనదని అర్థం అని అన్నారు. హెూలీ పండుగ అంటే చిన్నారులకు, పెద్దలకు అందరికీ ఇష్టమైన పండుగ అని తెలిపారు. ఈ పండగ సబ్బండ వర్ణాలు అందరు కలిసి జరుపుకుంటారని అన్నారు. హెూలీ పండుగ కులాలకు, మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ అని, తెలుగు నెలల్లో చివరిది ఫాల్గుణ మాసం అని, హెూలీ పర్వదినం ప్రతి సంవత్సరం ఫాల్గుణ పౌర్ణమి రోజున జరుపుకుంటారని తెలిపారు. చతుర్దశి నాడు కాముని దహనం జరిపి


ఆర్మూర్: స్మైల్ ద స్కూల్‌లో...

మరుసటిరోజు పాల్గుణ పౌర్ణమిన హెూలీ పండుగను జరుపుకుంటారని గుర్తు చేశారు. హెూలీ పండుగను భారతదేశంలోనే కాకుండా నేపాల్, బంగ్లాదేశ్ దేశాల్లో కూడా వైభవంగా జరుపుకుంటారని తెలిపారు. వసంత కాలంలో వచ్చే పండుగ కాబట్టి పూర్వం ఈ పండుగను 'వసంతోత్సవం' పేరిట జరుపుకునేవారని గుర్తు చేశారు. రంగుల పండగ సందర్భంగా సహజమైన రంగులతో హెూలీ పండుగను నిర్వహించుకోవాలని, కాలుష్యాన్ని నిర్మూలించాలని విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డైరెక్టర్, ప్రిన్సిపాల్ చిలుక గంగప్రసాద్, డైరెక్టర్, వైస్ ప్రిన్సిపాల్ కుందారం సచిన్, ఉపాధ్యాయులు కమల్, స్వప్న రూపశ్రీ, మనోజ్ఞ, షాహిన్, రమ్య, నికిత తబసుమ్, తదితరులు పాల్గొన్నారు.



సిరికొండ కిడ్స్ పార్క్ స్కూల్‌లో...


ఆర్మూర్ : లిల్లీపుట్ పాఠశాలలో...


బాల్కొండ కృష్ణవేణి హైస్కూల్‌లో...

నేడు కామ్రేడ్ గంగుల నర్సయ్య సంస్మరణ


మాట్లాడతున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర నాయకులు, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమరుడు కామ్రేడ్ గంగుల నర్సయ్య సంస్మరణ సభ (నేడు) ఆదివారం ఉదయం 10 గంటల నుంచి (కామ్రేడ్ నర్సన్న కాలనీ) మాధవనగర్‌లో నిర్వహించనున్నట్లు సిపిఐ(ఎంఎల్) ఏఐఎఫ్టియు (న్యూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వోల్లాల కిషోర్, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భామండ్ల రవీందర్ తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ గుర్రం విజయ్ కుమార్, సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ప్రసాదన్న, వక్తలు రాష్ట్ర అధ్యక్షులు ఏఐఎఫ్టియూ న్యూ కామ్రేడ్ మోడం మల్లేశం, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏఐఎఫ్టియు (న్యూ) కామ్రేడ్ వోల్లాల కిషోర్, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కెమెడీ ఉప్పలయ్య, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ భామండ్ల రవీందర్, స్థానిక పార్టీ నాయకులు వివిధ ప్రజా సంఘ నాయకులు, ఈ సంస్మరణ సభలో పాల్గొంటారని వివరించారు. వివిధ జిల్లాల నుండి, స్థానిక నిజామాబాద్ వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు నాయకులు పాల్గొంటారని, రైతు కూలీలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పళ్ళ మల్లేష్, రాపాక సత్యనారాయణ, పంజాల నరసింహులు, తాటికొండ విట్టల్, చిత్తల్‌కర్ రామచందర్, చొప్పరి రాజు తదితరులు పాల్గొన్నారు.

మెండోరా మండల వీఓఏల సమావేశం


మాట్లాడుతున్న అధికారులు

నవతెలంగాణ-నిజామాబాద్

మెండోరా మండల కేంద్రంలో నిర్వహించిన వీవోఏ సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి డిపిఎం మారుతి, ఏపీయం రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల యాజమాన్య కమిటీల ఏర్పాటు, ఖాతాల నిర్వహణ, బడి పిల్లల స్కూల్ యూనిఫామ్స్ కుట్టించుట, లక్పతి దీదీ మెంబర్లు గుర్తింపు సర్వే, ఎల్‌వోకేవోఎస్ యాప్ మెంబర్ ప్రొఫైల్ అప్డేషన్, రుణ బీమా, ఆక్సిడెంటల్ బీమా ఇన్సూరెన్స్, శ్రీనిధి టార్గెట్ అచ్యుమెంట్, మొక్కజొన్న కొనుగోలు, వర్మీ కంపోస్ట్ ఎరువుల వ్యాపారం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం విక్రమ్‌రెడ్డి, వీవోఏలు పాల్గొన్నారు.

ఫర్నిచర్, పుస్తకాల వితరణ అభినందనీయం


ఫర్నిచర్, పుస్తకాలు అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

గత ఐదేండ్లుగా మూతపడిన మండలంలోని పడకల్ గ్రామీణ గ్రంథాలయాన్ని ఈ నెల 26న పున:ప్రారంభిస్తున్న నేపథ్యంలో అందుకు అవసరమైన ఫర్నిచర్, పుస్తకాల కొనుగోలుకు నిమ్మల శ్రీనివాస్ రూ.15 వేలు ఆర్థికసాయం అందించడం అభినందనీయమని గ్రామ ప్రత్యేక అధికారి అన్నారు. ఈ సందర్భంగా 5 విలువ గల పుస్తకాలతో పాటు పదివేల విలువగల 2 టేబుల్స్, 2 బీరువా రాక్స్, పది కుర్చీలు, ఫ్యానును నిమ్మల శ్రీనివాస్ తరఫున లోకపురుషోత్తం, అంకం నరేష్, శ్రీనివాస్, బాలాగౌడ్ చేతుల మీదుగా గ్రామ కార్యదర్శికి అందజేశారు.

పశువులకు గాలికుంటు నివారణా టీకాలతో రోగనిరోధకత


టీకాలు వేస్తున్న వైద్యాధికారి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి శిరీష శనివారం తెలిపారు. పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేస్తే ఆరోగ్యంగా ఉంటాయని మండల పశువైద్యాధికారి శిరీష అన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

శస్త్రచికిత్స కోసం రూ.లక్ష పదివేల ఎల్ఓసి అందజేత



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హసకొత్తూర్ గ్రామానికి చెందిన బద్దం బాలాయికి తెలంగాణ ప్రభుత్వం రూ.లక్ష పదివేల ఎల్ఓసి మంజూరు చేసింది. ఇటీవల బాలాయి తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చేరారు. ఆమెకు శస్త్రచికిత్స అవసరమైన సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌ను సంప్రదించగా ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.లక్ష పదివేల ఎల్ఓసిని ఇప్పించారు. ఆ ఎల్ఓసి మంజూరుపత్రాన్ని శనివారం బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రభుత్వం నుంచి ఎల్ఓసి మంజూరు చేయించిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్‌కుమార్‌కు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
ఆదివారం | మార్చి 24, 2024 | www.navatelangana.com

మైనార్టీ గురుకుల కాలేజీలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడగింపు

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు గడువు ఈ నెల 31వ తేదీ వరకు పొడగించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఆకుల కిషన్ శనివారం తెలిపారు. మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర కళాశాలలో ఎంపీసీ బైపీసీ గ్రూపుల కోసం ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కళాశాలలో కార్పొరేట్ కళాశాలకు దీటుగా మౌలిక వసతులు ఉంటాయని తెలిపారు. పౌష్టికాహారం ఉచిత నోట్ పుస్తకాలు, యూనిఫాం ఆహ్లాదకరమైన క్రీడా ప్రాంగణం కళాశాలలో ఉన్నాయన్నారు. నాణ్యమైనటువంటి విద్యాబోధన చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

జాతీయ జెండాకు అవమానం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని కంచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాకు ఘోర అవమానం జరిగింది. జాతీయ జెండాను సజ్జపై ఉన్న డబ్బాలో పడేసి అవమానించారు. జాతీయ జెండాను ఇలా అగౌరవపరచడం పట్ల స్థానికులు మండిపడుతున్నారు. కార్యాలయ అధికారులు జాతీయ జెండాను జాగ్రత్తగా భద్రపరచాల్సింది పోయి ఇలా డబ్బాలో పడేయడమేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా జెండా సరిగా భద్రపరచాలని గ్రామస్తులు కోరుతున్నారు.



జీపీ కార్యాలయంలో సజ్జెమీద పడేసిన జెండా



చెక్‌పోస్టు తప్పించేందుకు అడ్డదారిలో తరలుతున్న లారీలు

అడ్డుదారులకు అడ్డుకట్ట వేయాలి

- ఎన్నికలకు కావలసిన డబ్బు, మద్యం, సరఫరా జరిగే అవకాశాలు

నవతెలంగాణ-మద్నూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడ్డుదారుల గుండా వెళ్లే వాహనాల పట్ల అడ్డుకట్ట వేయలేక పోతుంది. రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు మే 13న జరగనున్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో మద్యం, డబ్బు అత్యధికంగా పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం కోసం రాష్ట్ర సరిహద్దు 161వ జాతీయ రహదారిపై మహారాష్ట్ర బార్డర్ ప్రాంతంలో చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల నుంచి మన రాష్ట్రంలోకి వచ్చే వాహనాలకు ప్రత్యేకంగా తనిఖీలు చేపడుతున్నారు. హైవే రోడ్డుపైనే తనిఖీలు చేపట్టగా ఇక మన రాష్ట్రానికి పూర్తిగా సరిహద్దులోని మద్నూర్ మండలం ఇటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు పూర్తిగా సరిహద్దులో ఉండటంతో అడ్డుదారుల గుండా పెద్ద పెద్ద లారీలు, కార్లు, జీపులు, టెంపోలు, తుఫాన్లు, త్రీ వీలర్లు, టూ విల్లర్లు రాత్రింబవళ్లు అడ్డుదారి అయిన పెద్ద తడగూర్ రోడ్డు గుండా మద్నూర్ మండల కేంద్రం మీదుగా మన రాష్ట్రంలోకి వందల సంఖ్యలో వాహనాలు తరలి వెళుతున్నాయి. మద్నూర్ మండల కేంద్రానికి దాదాపు నాలుగు కిలోమీటర్ల దూర ప్రాంతంలో మహారాష్ట్రలోకి వెళ్లే నగరాల అడ్డుదారి వద్ద ప్రత్యేకంగా చెక్‌పోస్ట్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఈ అడ్డుదారి పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం అడ్డుకట్ట వేయలేక పోతుంది. హైవే రోడ్డుపైనే వాహనాలు తనిఖీలు చేపట్టే వాటిని చూసి డబ్బు మద్యం తరలించే వాహనాలు అడ్డదారి గుండా తరలించేందుకు ఆస్కారం లేకపోలేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సీ బ్లాక్‌లో ఏం జరుగుతుంది..?



- ఆ బ్లాక్‌లో పని చేస్తుండటంతో వెలువడుతున్న విషవాయువులు
- ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నా.. కెమికల్ కంపెనీపై చర్యలుండవా..?

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ సమీపంలో ఉన్న ఓ కెమికల్ కంపెనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సి బ్లాక్ లో ఏం జరుగుతుంది.? ఆ బ్లాక్ ఏర్పాటు చేసిన నాటి నుంచి విపరీతమైన కెమికల్ వాయువులు గాల్లోకి వస్తున్నాయి. సీ బ్లాక్‌లో పనిచేస్తున్న వారు ఎందుకు భయపడుతున్నారు. విపరీతమైన కెమికల్ కాలుష్యం ఏర్పడుతుంటె సి బ్లాక్ లో తయారుచేసె కెమికల్‌కు అసలు అనుమతి ఎలా ఇచ్చారు, అసలు కెమికల్ తయారీకి అనుమతి ఉందా..? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

సి బ్లాక్ లో తయారు చేస్తున్న కెమికల్ కారణంగా కొద్దిరోజులుగా విపరీతమైన గాలి కాలుష్యం ఏర్పడుతుందని స్థానికులు వాపోతున్నారు. గతంలో కెమికల్ కంపెనీలో ఏ, బి, ఈ, ఎఫ్ బ్లాకులు మాత్రమే ఉండేవి, ప్రస్తుతం గత ఆరు నెలల నుండి సి, ఐ బ్లాకులు ఏర్పాటు చేయడంతో కెమికల్ పొల్యూషన్ విపరీతంగా పెరిగిపోయినట్టు సమాచారం. కేవలం సి బ్లాక్ కారణంగా పొల్యూషన్ ఎక్కువ అవుతున్నట్లు సమాచారం. సి బ్లాక్ లో పనిచేసే వ్యక్తులు భయంతో పని చేస్తూ విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్నారని తెలిసింది. ప్రస్తుతం ఏ, బి, ఈ, ఎఫ్, సి, ఐ బ్లాకులు మాత్రమే ఉండగా భవిష్యత్తులో ఏ నుండి జెడ్ వరకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఆరు బ్లాకుల కారణంగా విపరీతమైన గాలి నీరు కాలుష్యం ఏర్పడుతుంటే భవిష్యత్తులో మరో 20 బ్లాగులు ఏర్పాటు చేస్తే భిక్కనూరు మండల ప్రజల పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్నారు. ఘోరమైన గాలి కాలుష్యం జరుగుతుంటే ఇటు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు అటు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి గాలి కాలుష్యాన్ని నియంత్రించి వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారి, ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పేర్కొంటున్నారు.

కష్టపడ్డ వారికి పదవులు

- వ్యతిరేకంగా పని చేస్తే చర్యలు
- ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు
- మండల అధ్యక్షులకు, యూత్ అధ్యక్షులకు
- నియామక పత్రాలు అందజేత

నవతెలంగాణ-లింగంపేట్ (ఎల్లారెడ్డి)

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు వరిస్తాయని, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే క్రమ శిక్షణ చర్యలు తప్పవని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ మండల, యూత్ మండల అధ్యక్షులను నియమించగా ఎల్లారెడ్డిలోని క్యాంప్ కార్యాలయంలో శనివారం నియామక పత్రాలు అందజేశారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి వర్కింగ్



నియమకపత్రాలను అందజేసిన ఎమ్మెల్యే

ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్ ఆమోదించిన నియామక పత్రాలను ఎల్లారెడ్డి శాసనసభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు మదన్ మోహన్ రావు నియమితులైన వారికి ఎల్లారెడ్డిలో పార్టీ కార్యాలయంలో వారికి అందించారు.

ఈ సందర్భంగా మదన్ మోహన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం గత ఎన్నికల్లో ఎంత కష్టపడ్డారో ఇప్పుడు కూడా అదేవిధంగా కష్టపడాలన్నారు. పార్టీ అనుమతి లేకుండా ఎటువంటి కార్యక్రమాలు చేసిన, సోషల్ మీడియాలలో అసభ్యకరమైన పోస్ట్ లు పెడితే పార్టీ నుండి తొలగిస్తామన్నారు. ఇందుకోసం క్రమశిక్షణ కమిటీ ఎప్పుడు పర్యవేక్షిస్తుంది అన్నారు. దీనికి అనుబంధ సంఘాలుగా ఎస్సీ సెల్, ఎస్టి సెల్, కిసాన్ సెల్, క్రమశిక్షణ కమిటీ లు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు పార్టీకోసం కష్టపడి పనిచేయాలన్నారు. మదన్ మోహన్ రావు నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులను, యూత్ అధ్యక్షులను శాలువాలతో సత్కరించి అభినందించారు.

గిరిజన పేద విద్యార్థికి ఎంబీబీఎస్ పుస్తకాలు అందజేత

నవతెలంగాణ-కామారెడ్డి

ఎంబిబిఎస్ చదువుతున్న గిరిజన విద్యార్థిని స్వర్ణకు శ్రీ రామ్ సేవ సమితి సంస్థ కామారెడ్డి వారి అధ్వర్యంలో శనివారం అందజేశారు. లింగంపేట్ మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థినికి రూ.10,150 విలువ గల పుస్తకాలు విద్యార్థిని తండ్రి శ్రవణ్‌కు జిల్లా కేంద్రంలో అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ సేవ సమితి సభ్యులు గందె నర్సింలు, ఉప్పల గిరిధర్, లాబిశెట్టి కిషన్, తాటిపల్లి సునీల్, కే సురేష్, పప్పుల శ్రీనివాస్, మామిడి శ్రీనివాస్, ఎల్లంకి కృష్ణ, మోత్కూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఎంబిబిఎస్ పుస్తకాలు అందజేత

ఉద్యమకారులను, ప్రజాసంఘాలను ఏకం చేద్దాం

నవతెలంగాణ-లింగంపేట్

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి దీపాదాస్ మున్షిని శనివారం తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ బందం సభ్యులు శనివారం హైదరాబాదులో గాంధీభవన్‌లో ఆమెను కలిశారు. ఈ సందర్భంగా దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే రానున్న పార్లమెంటు ఎన్నికలలో కూడా విద్యార్థి నిరుద్యోగ యువత కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన విధంగా రాష్ట్రంలో 15 లోక్‌సభ సీట్లను కాంగ్రెస్ పార్టీ గెలిచితీరుతుందని, దీని కోసం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి విద్యార్థి నిరుద్యోగులను, తెలంగాణ ఉద్యమ కారులను, ప్రజా సంఘాలను ఏకం చేస్తామని తెలిపారు. దీంతో ఆమె సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించడంలో యువత విద్యార్థి నాయకులు ప్రధాన పత్ర పోషించాలన్నారు. కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. విద్యార్థి నాయకులను అభినందించారు.



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జితో నాయకులు

చిరుధాన్యాలతో ఆరోగ్యానికి మేలు

నవతెలంగాణ-మద్నూర్

అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే చిరుధాన్యాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఐసిడిఎస్ సిడిపిఓ సునంద తెలిపారు. శనివారం మద్నూర్ మండలంలో నిర్వహించిన మండల స్థాయి పోషణ్ పక్వాడ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. చిరుధాన్యాల గురించి అవగాహన కల్పిస్తూ చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో గల లబ్ధిదారులందరూ చిరుధాన్యాలపై ప్రత్యేక దృష్టి సాధించి చిరుధాన్యాలు ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా సామూహిక సీమంతం అన్న ప్రాసన అక్షర అభ్యాసం చేయించారు. లబ్దిదారులందరికీ చిరుధాన్యాల పైన అవగాహన కల్పించారు. రక్తహీనత ఏంసి చెక్ అప్స్ గురించి గర్భిణీ భావింతలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సూపర్వైజర్లు పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ బాలకృష్ణ మండల అంగన్వాడీ టీచర్లు, కళావతి, చంపాబాయి, మండలంలోని అంగన్వాడీల పరిధిలోని గర్భిణీలు చిన్నారులు పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతం చేస్తున్న అధికారులు

స్కూల్ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలో గల సాక్షర్ హై స్కూల్ పదవ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మీకాంత రావును, వెంట వచ్చిన ముఖ్య నాయకులు సాయిపటేల్‌ను పాఠశాల కరస్పాండెంట్ సందీప్ కుమార్ ఆయన కుటుంబ సభ్యులు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

పోగొట్టుకున్న ఫోన్ ట్రేస్ చేసి అప్పగింత

నవతెలంగాణ-జుక్కల్

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను ట్రేసి చేసి స్వాధీనం చేసుకొని బాధితుడికి ఎస్ఐ సత్య నారాయణ శనివారం అందజేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. జుక్కల్ మండలం కౌలాస్ గ్రామానికి చెందిన కటికె నా రాయణ తన ఫోన్‌ను పోగొట్టుకొని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సిఈ ఐఆర్ యాప్ ద్వారా ట్రేస్ చేసి బాధితుడికి ఫోన్ అందజేసినట్టు తెలిపారు.



ఫోన్‌ను అప్పగిస్తున్న ఎస్సై

కాంగ్రెస్ మండలాధ్యక్షునికి సన్మానం



కాంగ్రెస్ మండలాధ్యక్షుడిని సన్మానించిన పలువురు

నవతెలంగాణ-జుక్కల్

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా వజ్రఖండి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సంజయ్‌పటేల్‌ను నియమించారు. ఈ సందర్భంగా కౌలాస్ గ్రామానికి చెందిన విండో డైరెక్టర్ నాయకురాలు అనితా సింగ్, హన్మగౌడ్ శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.

కాగా మండలాధ్యక్ష పదవి అప్పగించడం పట్ల సంజయ్ పటేల్ కాంగ్రెస్ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు, ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను వమ్ము చేయకుండా నిర్వర్తిస్తామని తెలిపారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మహేశ్‌కుమార్‌గౌడ్‌ను, ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో యాదారావ్, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన సెన్సార్ బోర్డు మెంబర్

నవతెలంగాణ-కామారెడ్డి/లింగంపేట్

తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, సెన్సార్ బోర్డు మెంబర్ అతిమూల రామకృష్ణ గుప్తా బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి శనివారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉద్యమ సమయం నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన 10 సంవత్సరాలు గులాబీ పార్టీలో క్రియాశీలంగా వ్యవహరించానని, పార్టీ అప్ప చెప్పిన ప్రతి పనిని నిబద్ధతో చేసినట్టు తెలిపారు. ఇన్ని రోజులుగా పార్టీలో పని చేసినా సరైన ప్రాధాన్యత గుర్తింపు కరువైందని, నాయకుల అతర్గత లోపల వలన చాలా ఇబ్బంది పడ్డట్టు తెలిపారు. అందుకే రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు.

బురూజు కూల్చివేత

- శిథిలావస్థకు చేరడంతో అధికారుల ఆదేశాల మేరకు కూల్చివేత పనులు



బురూజును కూలగొడుతున్న జెసిబి

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలో కూలేందుకు సిద్ధంగా ఉన్న పురాతన బురూజును శనివారం కూల్చివేశారు. ప్రమాదకరంగా మారిన పురాతనమైన బురూజు కూల్చివేయాలంటూ మద్నూర్ గ్రామస్తులు పలుమార్లు ఆందోళనలు చేపట్టారు. గ్రామ ప్రజల ఆందోళనలను దృష్టిలో పెట్టుకొని కామారెడ్డి కలెక్టర్ జితేష్ వి పాటిల్ జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు ఇటీవల సందర్శించారు. వర్షాకాలం రాకమునుపే ప్రమాదకరంగా ఉన్న పురాతనమైన బురుజులను కూల్చివేసే కార్యక్రమం చేపట్టాలని ఆదేశాలు రావడంతో పంచాయతీ ప్రత్యేక అధికారి డాక్టర్ బండి వారి విజయ్, గ్రామ కార్యదర్శి సందీప్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం కూల్చివేత పనులు చేపట్టారు.

వీరోచిత పోరాటాలను ఆదర్శంగా తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముదాం అరుణ్
- పలువురి ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి జోహార్లు

నవతెలంగాణ-కామారెడ్డి

భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లు భారతదేశ స్వతంత్రం కోసం వీరోచిత పోరాటాలు నిర్వహించారని, బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని తరిమి కొట్టడం కోసం ప్రాణాలకు తెగించి పోరాడి ఉరికంబాన్ని సైతం ముద్దాడి ప్రాణాలర్పించారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముదాం అరుణ్ అన్నారు. వారి పోరాటాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 93వ వర్ధంతి నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముదాం అరుణ్ మాట్లాడుతూ ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదాన్ని ప్రజలకు అందించి గొప్ప విప్లవ పోరాటాన్ని నడిపి ఈ దేశంలో సమ సమాజాన్ని నిర్మించాలన్న భగత్ సింగ్ ఆశయాలను నేటి విద్యార్థులు యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాల న్నారు. భగత్ సింగ్ కి కేంద్ర ప్రభుత్వం వెంటనే భారతరత్న అవార్డును ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవ్ ల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని, పాఠ్య పుస్తకాలలో వీళ్ళ జీవిత చరిత్రలను ముద్రిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ ఐ



జోహార్లు అర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నాయకులు మణికంఠ, సాయికృష్ణ ,విష్ణు, శ్రీకాంత్, రాజ్ కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో

స్వతంత్ర సమర యోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవుల 93వ వర్ధంతి సందర్భంగా పిడిఎస్ యు, పివైఎల్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లిలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించరు. కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర కోశాధికారి జి సురేష్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యను కాషాయీకరణ చెయ్యాలని నేడు నూతన జాతీయ విద్యా విధానం అమలు చేస్తున్నదనీ, శాస్త్రీయ భావాలు కలిగిన అంశాలను పాఠ్య పుస్తకల్లో తొలగించాలని ప్రయత్నం చేస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులుగా మనం దీన్ని ముక్త కంఠంతో వ్యతిరేకించాలని, విద్యను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పాలని చూస్తే పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి ఏ ప్రకాష్, పి వై ఎల్ నాయకులు శ్రీనివాస్, రాజు, రమేష్, పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షు లు సరిచంద్, జిల్లా కార్యదర్శి అరవింద్, పాల్గొన్నారు.

ఎంసీపీఐయూ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో..

ఎంసిపిఐయూ కామారెడ్డి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో షహీద్ భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పార్టీ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలస్యం నాయకులు నీలా మంజుల, లక్ష్మీ రావమ్మ, లక్ష్మి రాణి తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమైక్య ఏఐఎఫ్‌డివై ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా నాయకులు పరశురాం, వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సామ్రాజ్యవాదంపై పోరు సలిపినప్పుడే భగత్ సింగ్‌కు నిజమైననివాళి : బీడీఎస్ఎఫ్

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి గ్రామంలో షహీద్ భగత్ సింగ్ విగ్రహానికి బీడీఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల సాయికృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామ్రాజ్యవాదంపై రాజీ పడకపోవడం, మతతత్వాన్ని



నినాదాలు చేస్తున్న నాయకులు

కులతత్వాన్ని తుద కంట వ్యతిరేకి ంచడం, బూర్జువాలు, భూస్వాముల పాలనను గట్టిగా తిరస్కరించడం, సమాజా నికి ఏకైక ప్రత్యామ్నాయ సమ సమాజం పట్ల దృఢమైన విశ్వాసాన్ని కలిగి ఉండటమే భగత్‌సింగ్‌కు నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ నా యకుడు రమేష్, బహుజన లెఫ్ట్ మహిళా సంఘం కా మారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల స్వప్న పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో

ఏబీవీపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు నేడు షహీద్ దివస్ నిర్వహించారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్‌ల వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎల్ దశరథ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్, జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్, రణధీర్, సంపత్, జస్వంత్, సాయి, రోహన్, సనత్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పలు పాఠశాలల్లో హెూలీ వేడుకలు

నవతెలంగాణ-ముప్కాల్



వేంపల్లి ప్రాథమిక పాఠశాలలో..

మండలంలోని పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థులు శనివారం హోళీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని న్యూ హరిజోన్స్ పాఠశాల, మండలంలోని వేంపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు హెూలీ వేడుకలను జరుపుకున్నారు. విద్యార్థులు ఒకరినొకరు సహజ సిద్ధమైన రంగులు చల్లుకుంటూ సంతోషంగా గడిపారు. అలాగే పలు గ్రామాల్లో శనివారం రాత్రి కామ దహనం చేశారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మిట్టపల్లి క్రీడాకారుడు

నవతెలంగాణ-డిచ్‌పల్లి



విద్యార్థిని అభినందిస్తున్న పలువురు

ఈనెల 11న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆర్మూర్ క్రీడా మైదానంలో జరిగిన జిల్లా సబ్ జూనియర్ జట్టు ఎంపికలో పాఠశాల క్రీడాకారుడు బుక్య దేవేందర్ పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచి 23 నుంచి 24 వరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో జరగనున్న 8వ రాష్ట్ర సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు డిచ్‌పల్లి మండలంలోని మిట్టపల్లి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మర్కంటి గంగా మోహన్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పోటీలలో పాల్గొంటున్న బుక్య దేవేందర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశీల్ కుమార్, ఉపాధ్యాయులు రాజశేఖర్, రాఘవేందర్, పోశెట్టి, బాల్‌రాజ్, నిరంజన్, శ్రీధర్ అభినందించారు.

ఫోక్సో, ఎన్‌డీపీఎస్ చట్టాలపై



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా నాయసేవాధికార సంస్థ నిజామాబాద్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో పిల్లలపై లైంగిక వేధింపులు (ఫోక్సో) చట్టం, ఎన్‌డిపిఎస్ చట్టంపై శనివారం శిక్షణ కార్యక్రమాన్ని రెండు సెషన్లుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కలెక్టర్ కిరణ్ కుమార్, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగన్వార్, జిల్లా న్యాయ సేవాధికారసంస్థ సెక్రటరి పీ పద్మావతి పాల్గొన్నారు. మొదటి సెషన్‌లో పిల్లలపై లైంగిక వేధింపులు, ఫోక్సో చట్టంపై శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధానన్యాయమూర్తి సునీత కుంచాల చట్టాలపై క్షుణ్ణంగా వివరించారు. రెండవ సెషన్‌లో ఎన్‌డిపిఎస్ చట్టంపై శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సీనియర్ అడ్వకేట్ గోపాల కృష్ణ గోఖలే హాజరై శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమంలో మెజిస్ట్రేట్ కుష్బు ఉపాధ్యాయ దీప్తి, గోపికృష్ణ, శ్రీనివాస్, శిక్షణ ఐపీఎస్ చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-భిక్కనూర్

అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా కన్వీనర్ రవీందర్ కోరారు. ఈ సందర్భంగా శనివారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబాకి పరామర్శ

నవతెలంగాణ-లింగంపేట్

కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొలగారి రాజు అమ్మ పర్వవ్వ గత మూడు రోజుల క్రితం చనిపోయింది. విషయం తెలుసుకొని ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు శనివారం ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరమర్శించినారు. మతి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దు అన్ని విధాలుగా ఆదుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఆ యన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నారాగౌడ్, తూర్పు రాజు, యూత్ అధ్యక్షులు రాజు, దశరథ్, పూల్సింగ్ గోపాల్ శ్రీను, శివయ్య, నగేష్, కాషాయ్య, నాయకులు పాల్గొన్నారు.

హరితహారంలో చెట్లను నరికిన వ్యక్తిపై కేసు

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూర్ మండలంలోని మిర్జాపల్లి వెళ్లే దారిలో హరితహారంలో భాగంగా నాటిన చెట్లను ఏలేటి గంగారెడ్డి అనే వ్యక్తి కొట్టివేశాడు. దీంతో ఫారెస్ట్ అధికారులు శనివారం ఆయనపై కేసు నమోదు చేసి వారికి రూ. 23,760 జరిమానా విధించారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి, పంచాయతీ కార్యదర్శి రాజలింగం, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో

బహుజన సమాజ్ పార్టీని గెలిపించండి

నవతెలంగాణ-ఆర్మూర్

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీని గెలిపించాలని జిల్లా మహిళా ఇన్చార్జ్ అరుణ జ్యోతి అన్నారు. నియోజకవర్గంలోని నందిపేట్ మండలంలోని బీసీ మహిళలు బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు మారాలంటే కేవలం బహుజన సమాజ్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. అలాగే బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేస్తే మన పిల్లల భవిష్యత్తును మనమే నాశనం చేసిన వాళ్ళమవుతామని చెప్పారు. రానున్న పార్లమెంట్ ఎలక్షన్‌లో ప్రతి ఒక్కరు బహుజన సమాజ్ పార్టీకి ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొమీరే సుధాకర్, మహిళ వింగ్ నాగమణి, సుజాత, జయ, రూప, భాగ్య, మంజుల, లావణ్య, అల్లెం లక్ష్మి, ప్రమీల, గొల్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా అధికారి

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ), ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షల కేంద్రాన్ని శనివారం పరీక్షల విభాగం ప్రత్యేక జిల్లా అధికారిణి వనజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల సందర్భంగా ఎలాంటి అవకతవకలకు చోటివ్వకుండా పరీక్షలను పకడ్బందీగా జరిగేలా చూడాలని ఆమె సిబ్బందికి సూచించారు. శనివారం జరిగిన పరీక్షలకు ఏడుగురు గైర్హాజరైనట్టు ఎంఈఓ నాగనాథ్ తెలిపారు.


నేడే దూపల్లిలో కుస్తీ పోటీలు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి గ్రామంలో మల్లయోధులతో ఆదివారం కుస్తీ పోటీలను నిర్వహించనున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు లింగన్న యాదవ్ శనివారం పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం హెూలీ పండుగను పురస్కరించుకొని కుస్తీ పోటీలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కుస్తీ పోటీలకు మహారాష్ట్రలోని తదితర గ్రామాల నుంచి మల్లయోధులు వస్తారని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



తాహెర్‌ను సన్మానిస్తున్న పలువురు

రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిందాన్‌ను కొలిప్యాక్ సింగిల్ విండో చైర్మన్ నాగుల శ్రీనివాస్ శాలువాతో శనివారం ఘనంగా సన్మానించారు. మండలంలోని చింతలూరు గ్రామస్తులతో కొలిప్యాక్ సింగిల్‌విండో చైర్మన్ కలిసి తాహెర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చింతలూరు మాజీ సర్పంచ్ లింబాద్రి, చింతలూరు గ్రామస్తులు తదితరులున్నారు.

ఎర్రటి ఎండలోనే

బస్టాండ్ సౌకర్యం లేక ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు

- బాల్కొండలో ఆర్టీసీ బస్టాండ్ ఉన్నా.. నిరుపయోగంగా మారిన వైనం
- బస్‌షెల్టర్లూ కరువు
- విన్నవించినా ఫలితం శూన్యం

నవతెలంగాణ-బాల్కొండ



మండే ఎండలో బస్సు కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

'పేరు గొప్ప ఊరు దిబ్బ' అనే చందంగా తయారైంది బాల్కొండ పరిస్థితి. నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండ అంటే రాష్ట్రంలోనే ప్రాముఖ్యత కలిగిన మండలం. కానీ ఇక్కడి ప్రయాణికులు పలు సమస్యలతో సతమతమవుతున్నారు.

బాల్కొండ మండల కేంద్రంలో బస్సు షెల్టర్లు లేక ప్రయాణికుల నానా అవస్థలు పడుతున్నారు. ఎండకాలం సమీపించిన వేల.. ప్రయాణికులకు మాత్రం పగటిపూట చుక్కలు కనిపిస్తున్నాయి. నియోజకవర్గ కేంద్రమైన బాల్కొండలో బస్సు కోసం ఎదురు చూడడానికి వేచి ఉన్న ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రధాన కూడళ్ల వద్ద బస్సు కోసం నిరీక్షించే సమయంలో ఎండలు మండి ప్రయాణికులు ఇబ్బందులు పడుతూ ఎప్పుడో వచ్చే బస్సులు, ఆటోల కోసం గంటల తరబడి ఎండలో నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొంది.

ప్రధాన కూడళ్ల వద్ద కనిపించని బస్సు షెల్టర్లు..

మండల కేంద్రంలోని వన్నెల్ (బి) ఎక్స్‌రోడ్డు, పాత బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా ఈ కూడళ్లు ప్రధానం. ఇక్కడ వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రయాణికులు రైతులు, ఉద్యోగులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అనారోగ్యం కారణంగా పట్టణ ఆసుపత్రులకు వెళ్లేవారు ఇలా ప్రతిరోజు వారికి బస్సు సౌకర్యం ఉన్న చోట వేచి ఉండవలసి వస్తుంది. అలాంటి చోట్ల బస్సు షెల్టర్లు లేక నానా అవస్థలు పడుతున్నారు.

'మహాలక్ష్మి'లకు తప్పని తిప్పలు..

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే అప్పటి నుండి మహిళలు ఎక్కువగా ప్రయాణాలు సాగిస్తున్నారు. ప్రధాన కూడళ్ల వద్ద బస్సు షెల్టర్లు లేక మహిళలు, వృద్ధులు చాలా అవస్థలు పడుతున్నారు. రోజు వందల మంది ఈ బస్సు స్టాప్‌ల వద్ద ఎలాంటి షెల్టర్లు లేకపోవడంతో మహాలక్ష్మిలకు సైతం ఈ బాధ తప్పడం లేదు.

ఫలితం శూన్యం..

గతంలో ఈ ప్రధాన కూడళ్ల బస్సు స్టాప్‌ల వద్ద షెల్టర్లు నిర్మించాలని పలువురు కోరినా ఇంతవరకు సాధ్యపడలేదు. ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం శూన్యంగానే ఉందని ప్రయాణికులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కానరాని మరుగుదొడ్లు..

నిత్యం వందలాది ప్రయాణికులతో ఈ ప్రధాన కూడళు కిటకిటలాడుతాయి. ఇలాంటి ప్రధాన కూడళ్ళ వద్ద బస్సు షెల్టర్లతో పాటు మరుగుదొడ్డి సౌకర్యం లేక బస్సు కోసం వేచి ఉండే మహిళా ప్రయాణికులు, వృద్ధులు, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.

నిరుపయోగంగా ఆర్టీసీ బస్టాండ్..

మండల కేంద్రంలో గతంలో అన్ని సౌకర్యాలతో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేశారు. కొన్ని సంవత్సరాల నుంచి ఈ బస్టాండ్ నిరుపయోగంగా, నిర్మానుష్యంగా మారింది. ప్రస్తుతం ఎండలు ముదురుతున్నాయి. వందలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు బస్సు కోసం గంటలకొద్దీ ఎర్రటి ఎండలో రోడ్డుపైన వేచి ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. అధికారులు వెంటనే స్పందించి ప్రధాన కూడళ్ళ వద్ద బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



నిరుపయోగంగా మారిన ఆర్టీసీ బస్టాండ్

పలుచోట్ల ఘనంగా కామదహనం

నవతెలంగాణ-బోధన్/సదాశివనగర్



బోధన్ : సాలూరాలో కామదహనం

సాలూరా మండల కేంద్రంలో కామదహన కార్యక్రమాన్ని గ్రామస్తులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల ప్రధాన వీధులలో ఏర్పాటు చేసిన కామునికి గ్రామపెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించి, సాంప్రదాయపరంగా కుల పెద్దలను ఆహ్వానించి కామదహన కార్యక్రమం చేపట్టారు. సారగామ దేవాలయం సాంప్రదాయం ప్రకారం గ్రామంలో ఒకరోజు ముందుగానే కామ దహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు గ్రామ పోలీస్ పటేల్ వెంకట్ పటేల్ తెలిపారు. అలాగే ఆదివారం హెూలీ, సాయంకాలం కుస్తీ పోటీలను భారీ ఎత్తున నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కుస్తీ పోటీలో పాల్గొనడానికి సమీప ప్రాంతాల నుంచి మల్ల యోధులు తరలివస్తారని కనుక సమీప ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై హెూలీ పండుగను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండలంలోని పలుగ్రామల్లో శనివారం కాముడి దహనం నిర్వహించారు. మండలంలోని కల్వరాల్, మోడేగాం, సదాశివనగర్, కుప్రియల్, వజ్జపల్లి తదితర గ్రామల్లో నిర్వహించారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లల్లో కట్టెలు, ఇతర సామగ్రి పోగు చేసి కుప్పగా పేర్చి నిప్పు పెట్టారు. ఈ సందర్భంగా మహిళలు బిందెలతో నీళ్ల తీసుకొని మంట చుట్టూ ప్రదక్షిణలు చేపట్టారు.

గర్భిణులకు పోషకాహారం ముఖ్యం

- శిశు సంక్షేమ అధికారి రసూల్ బి

నవతెలంగాణ-మాక్లూర్



మాట్లాడుతున్న జిల్లా సంక్షేమాధికారిణి రసూల్‌బి

గర్భిణులకు పోషకాహారం ముఖ్యమని శిశు సంక్షేమ అధికారి రసూల్ బి అన్నారు. శనివారం మండలంలోని అమ్రాద్ గ్రామంలోని రైతు వేదికలో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆమె పాల్గొని మాట్లాడారు. పిల్లలకు చిన్ననాటి నుంచే మంచి విషయాలు నేర్పాలన్నారు. గర్భిణులు పోషక పదార్థాలైన ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలని, అప్పుడే పుట్టబోయే పిల్లలు ధృడంగా ఉంటారని తెలిపారు. పిల్లలకు తల్లిపాలు ఎంతో ముఖ్యమని వివరించారు. ఎంపీడీఓ క్రాంతి మాట్లాడుతూ సమాజంలో మహిళ పాత్ర చాలా ముఖ్యమైనదన్నారు. మహిళ మరణాలు ఎక్కువవడంతో 1975లో అంగన్‌వాడి వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. మహిళలకు, పిల్లలకు మంచి ఆహారం అందించడంలో అంగన్‌వాడీలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. మహిళల్లో ఉన్న ప్రేమ, సహనం, ఓర్పు, పిల్లలకు అందించాలని చెప్పారు. కార్యక్రమంలో సిడిపిఓ స్వర్ణలత, బాల రక్షణ కోఆర్డినేటర్ విజయ, తహసీల్దార్ షబ్బీర్, డిప్యూటీ తహసీల్దార్ పద్మ, ఏఎస్సై నర్సయ్య సూపర్‌వైజర్ శ్రీప్రియ, వరలక్ష్మి, సరిత, సునీత, అంగన్‌వాడీ టీచర్లు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలు చేపడితే చర్యలు తీసుకుంటాం

- మున్సిపల్ కమిషనర్ రాజు

నవతెలంగాణ-ఆర్మూర్

అక్రమ కట్టడాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. పట్టణంలోని పెర్కిట్‌లో ఎమ్మార్ గార్డెన్ వెనుక నిర్మిస్తున్న భవనాన్ని మున్సిపల్ కమిషనర్ శనివారం పరిశీలించారు. మున్సిపల్ నుంచి తీసుకున్న అనుమతి ప్రకారం భవనాన్ని నిర్మించలేదని ఆయన అన్నారు. పెర్కిట్‌లోని ఎమ్మార్ గార్డెన్ వెనుక చందూరి పద్మావతి 3 అంతస్తుల భవన నిర్మాణానికి మున్సిపల్ నుంచి అనుమతి పొందారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎలాంటి కట్టడాలు చేయకుండా పార్కింగ్ కోసం వదలవలిసి ఉంటుంది. మున్సిపల్ ద్వారా తీసుకున్న అనుమతి ప్రకారం కాకుండా దానికి విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఫిర్యాదులు రావడంతో కమిషనర్ ఎమ్మార్ గార్డెన్ వెనుక నిర్మిస్తున్న కట్టడాన్ని టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనుమతి ప్రకారం మూడంతస్తుల భవనాన్ని నిర్మించాల్సి ఉండగా నాల్గవ అంతస్తులో అక్రమంగా పెంట్‌హౌస్‌ను నిర్మించారని మున్సిపల్ అధికారులు గుర్తించారు. మున్సిపల్ అనుమతి ప్రకారం సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం చేశారన్నారు. నిర్మాణంలో డివేషన్స్ ఉన్నందున సెట్ బ్యాక్ కావాలని కమిషనర్ చెప్పారు. రోడ్డు వైపు ఎలివేషన్ ముందుకు వచ్చిందని గుర్తించారు. రోడ్డుకు ఇరువైపులా రెండు మీటర్లు ముందుకు వచ్చి నిర్మాణం చేశారని చెప్పారు. వెనుక భాగంలో 1.5 మీటర్లు సెట్ బ్యాక్ కావాలని చెప్పారు. మున్సిపల్ అనుమతి ప్రకారం భవనాన్ని నిర్మించినందున రెండు రోజులలో టౌన్ ప్లానింగ్ అధికారులు వచ్చి కొలతలు చేసి ఎక్కడి వరకు సెట్ బ్యాక్ కావాలో మార్కింగ్ ఇస్తారన్నారు. భవన నిర్మాణంలో డివేషన్స్ ఉన్నందున మున్సిపల్ ద్వారా నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు.

వివాహిత దారుణ హత్య

- ఆర్మూర్ పట్టణంలో ఘటన

నవతెలంగాణ-ఆర్మూర్



వివాహిత దారుణ హత్యకు గురైంది. ఈ ఘటన పట్టణంలోని సంతోష్ నగర్ కాలనీలో పట్టపగలే చోటుచేసుకుంది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు మహిళ గొంతు కోసి చంపిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. సంతోష్‌నగర్ కాలనీలో నివాసముండే లాస్య (22), భర్త రాకేష్ గల్ఫ్ దేశంలో ఉన్నాడు. ఒంటరిగా ఉన్న ఈమెను పట్టపగలు గుర్తుతెలియని దుండగులు ఇంట్లోకి చొరబడి లైంగికదాడికి పాల్పడి హత్య చేసినట్టు స్థానికులు అనుమానిస్తున్నారు. చనిపోయిన ఈమెకు 9 నెలల కూతురు ఉన్నట్లు తెలిసింది. పాత కక్షల నేపథ్యంలో వివాహితను హత్య చేశారా..?, లేక ఇతర కారణం చేతనైనా ఈ దారుణానికి ఒడిగట్టారా అన్న కోణంలో పోలీసులు ప్రాథమిక విచారణ చేస్తున్నారు. ఘటనా స్థలానికి ఎస్సై గంగాధర్ చేరుకొని వివరాలు సేకరించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పోలీస్ ఇంట్లోనే దొంగతనం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

ఏకంగా పోలీస్ ఇంట్లోనే దొంగతనం జరిగింది. జిల్లాలో దొంగలు ఏ విధంగా రెచ్చిపోతున్నారో ఈ ఘటన రుజువు చేస్తోంది. వివరాల్లోకి వెళ్తే.. గూపన్‌పల్లిలో నివాసం ఉంటున్న సాయన్న నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. సాయన్న ఎప్పటిలాగే విధులకు వెళ్ళగా.. అతని కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లారు. కాగా.. ఇంటి ముందర తలుపులు తీసి ఉన్నాయని గమనించిన స్థానికులు కానిస్టేబుల్ సాయన్నకు ఫోన్ చేయగా ఆయన ఇంటికి వచ్చి చూడగా దొంగతనం జరిగిందని గుర్తించాడు. దాంతో పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. నిజామాబాద్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

నవతెలంగాణ-భీంగల్‌రూరల్

మండలంలోని దేవునిపల్లి గ్రామానికి చెందిన 60 మంది బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో బొడ్డు చిన్న గోపన్న, అనూష కిషన్, పరమేశ్వర్, భాగ్యవతి, మాజీ ఉప సర్పంచ్ రిగ్గు గంగాధర్, రమేష్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బోదిరే స్వామి, కుంట రమేష్, కోరాడి రాజు, పల్లి శేఖర్, లింబాద్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

అంతర్ రాష్ట్ర చెక్ పోస్టు సందర్శన

నవతెలంగాణ-పోతంగల్

బాన్సువాడ అసెంబ్లీ సెగ్మెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ రమేష్ రాథోడ్ పోతంగల్ గ్రామంలోని అంతర్ రాష్ట్ర చెక్ పోస్టును, మహారాష్ట్ర చెక్ పోస్టును శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్, సివిల్ సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు.

వికలాంగుల మధ్య జెడ్పీచైర్మెన్ మనుమరాలి పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-కంఠేశ్వర్



పుట్టినరోజు వేడుకల్లో జెడ్పీచైర్మెన్, వికలాంగులు

నగరంలోని మారుతీనగర్‌లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో పుట్టినరోజు వేడుకలను లిఖిత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు హాజరై మాట్లాడుతూ తనకు దివ్యాంగులు అంటే ప్రత్యేక అభిమానమని అన్నారు. తమ కుటుంబ సభ్యులు ఏ కార్యక్రమం ఉన్న స్నేహ సొసైటీలోని దివ్యాంగుల పాఠశాలలో నిర్వహిస్తామని చెప్పారు. తన మనవరాలు లిఖిత పుట్టినరోజు వేడుకలను దివ్యాంగుల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. లిఖిత ఫుడ్ అండ్ న్యూ క్రియేషన్‌లో విద్యను అభ్యసించి అమెరికాలో ఉద్యోగం చేస్తుందని తెలిపారు. లిఖిత మంచి స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ప్రధాన కార్యదర్శి యస్.సిద్దయ్య, ప్రిన్సిపాల్ యస్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, శంకర్, నీలంరెడ్డి, మంజిత్ రావ్, శేకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-బాల్కొండ

మండలంలో పలు బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ శనివారం పరామర్శించారు. బాల్కొండ మండల కేంద్రానికి చెందిన తోడుపునూరి భూలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. అలాగే కిసాన్‌నగర్ గ్రామానికి చెందిన బొల్లపత్రి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను ముత్యాల సునీల్ కుమార్ పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

మీసేవ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద జిల్లా మీసేవ ఆధార్ క్యాలెండర్‌ను మీసేవ జిల్లా నాయకులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ మీసేవ సెంటర్లు ప్రజలకు ఎప్పుడు అదుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలియజేశారు. జక్రాన్‌పల్లి మీ సేవ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్



నవతెలంగాణ-ఆర్మూర్

హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఎమ్మెల్సీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్‌ను జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గంట సదానందం శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తామిద్దరం గతంలో ఎన్ఎస్‌యూఐలో కలిసి పని చేసిన సందర్భాన్ని మాజీ జడ్పీ చైర్మన్ గుర్తు చేసుకున్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

ఆదివారం | మార్చి 24, 2024 | www.navatelangana.com

నారాయణ పాఠశాలలో ఎంఓసి సంబరాలు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నారాయణ సిబ్బంది

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్లో నారాయణ యాజమాన్యం ఎంఓసి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించింది. నిజామాబాద్ జోన్ పాఠశాలలో ఆర్మూర్, నిజామాబాద్, బైంసా, ఆదిలాబాద్ బ్రాంచ్ నారాయణ స్కూల్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. జూనియర్ మాస్టర్ ఆర్డర్ సెషన్ 4 కార్యక్రమంలో ఫస్ట్, సెకండ్, థర్డ్ విద్యార్థుల తల్లిదండ్రులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో "తెలంగాణ నారాయణ విద్యా సంస్థ జీఎం గోపాల్ రెడ్డి, సాఫ్ట్ స్కిల్ ఫ్యాన్ ఇండియా హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ వేదవతి, ఈ ఛాన్స్ ఆర్అండ్‌డి హెడ్ స్వాతి, ఇ టెక్నో ఆర్అండ్‌డి హెడ్ అనిల్, హెచ్ఆర్ దుర్గా ప్రసాద్, నిజామాబాద్ జోన్ ప్రిన్సిపాల్ అండ్ ఏజీఎం శివాజీ పాటిల్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



నిజామాబాద్ సిటీ: భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు,



పీడీఎస్‌యూ, పీవైఎల్, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో..



డిచ్‌పల్లిలో...



ఆర్మూర్‌లో..



బోధన్‌లో...

మతం మత్తులో యువత

- యువత ప్రశ్నించకుండా పక్కదారి పట్టిస్తున్న బీజేపీ
- నూతన జాతీయ విద్యావిధానాన్ని వ్యతిరేకించండి
- వామపక్ష, విద్యార్థి సంఘాల నాయకుల పిలుపు
- భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవుల 93వ వర్ధంతి

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఉద్యోగాల కోసం ప్రశ్నించకుండా.. దేశ యువత మతం మత్తులో ఉండేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యువతను పక్కదారి పట్టిస్తోందని వామపక్ష, విద్యార్థి సంఘాల నాయకులు విమర్శించారు. శనివారం భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవుల 93వ వర్ధంతి సందర్భంగా పలు చోట్ల నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల తీరును ఎండగట్టారు.

నిజామాబాద్ సిటీ : భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు కే.భూమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ.. బ్రిటీష్ కాలంలో భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని మొట్ట మొదటిసారి ఉరి కంభం మెక్కిన మహనీయులు భగత్ సింగ్, రాజ్ గురు, సుక్‌దేవ్‌లని వారి ప్రాణ త్యాగఫలంతోనే భారతదేశ స్వాతంత్ర ఉద్యమానికి ఊపు వచ్చిందని అన్నారు. కానీ నేడు దేశంలో పాలన చేస్తున్నటువంటి మోడీ ప్రభుత్వం మత రాజకీయాలను పెంచి పోషిస్తూ రాజ్యాంగం మార్చడానికి కుట్ర చేస్తున్నారని, మహనీయులు కోరుకున్న... ఈ దేశం లౌకిక దేశమని, లౌకిక దేశ సాధన కోసం ఇండియా కూటమిని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఏ.రాజేశ్వర్, కే.రాజన్న, పి.ముత్యాలు, బి.రఘురాం, అంజలి, సఖి సురేష్, కే.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఉద్యమస్ఫూర్తితో పోరాడాలి..

భారతదేశంలో స్వదేశీ పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల ఉద్యమస్ఫూర్తితో పోరాటం చేయాలని ప్రజాసంఘాల నాయకులు జన్నారపు రాజేశ్వర్, వనమాల సత్యం, శివకుమార్ ప్రజానీకానికి పిలుపునిచ్చారు. అమరవీరులు భగత్‌సింగ్ 93 వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలో కోటగల్లి, సాయిరెడ్డి పెట్రోల్ బంక్ వద్ద గల భగత్‌సింగ్ విగ్రహానికి పి.డి.ఎస్.యూ, పివైఎల్, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ భగత్‌సింగ్ దేశంలో సామ్రాజ్యవాదుల దోపిడీకి వ్యతిరేకంగా, అసమానతలు లేని సమాజం కోసం పోరాటం చేశారని, నేడు భారతదేశంలో స్వదేశీ పాలకులే దేశ వనరులను పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని, బడా కార్పొరేట్ కంపెనీలకు వేలకోట్ల రుణాలను మాఫీ చేశారని, దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని అన్నారు. కార్యక్రమంలో పిడిఎస్యు, పివైఎల్, ఐఎఫ్టీయూ నాయకులు గొంట్యాల రమేష్, జెల్ల మురళి, భాస్కర్, దేవిక, మనోజ్, వంశీ, నిఖిల్, విజయ్, లహరి, రాజు, విద్యా సాగర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం..

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా పిడిఎస్యూ, పివైఎల్, పిఓడబ్ల్యూ, ఐఎఫ్టీయూ, ఏఐపికెఎస్, ఏఐపికెఎంఎస్, సంఘాల ఆధ్వర్యంలో నగరంలోని కోటగల్లీ, దేవిరోడ్డు చౌరస్తాలో గల భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, ఏఐపికెఎంఎస్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ సాయగౌడ్ మాట్లాడుతూ.. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి 23 సంవత్సరాల వయసులో నవ్వుతూ ఉరికంబం ఎక్కిన వీరులన్నారు. భారతదేశంలో దోపిడీ, పీడన ఆర్థిక అసమానతలు లేనటువంటి సమాజాన్ని ఆకాంక్షించారన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కుల, మత, విద్యా, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న, సీఎల్సీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ రవీందర్, ఏఐపికెఎస్ రాష్ట్ర నాయకులు దేవారం, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.గోదావరి సంధ్యారాణి, వివిధ ప్రజా సంఘాల నాయకులు మురళి, గంగారం, నారాయణ, విటల్, సాయిబాబా, లింగం, సంజీవ్, నర్సక్క, లలిత, అమూల్య, స్వప్న కవిత, మహిపాల్, సంజీవ్, సంపత్, చందు తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు భారత రత్న ప్రకటించాలి..

భగత్‌సింగ్‌కు భారత రత్న ప్రకటించాలని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం అన్నారు. ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని సాయిరెడ్డి పెట్రోల్ బంక్ వద్ద భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రంజిత్, నగర సహాయ కార్యదర్శి నవీన్ కృష్ణ, నాయకులు శివాజీ, రమేష్, నరేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



నవీపేట్: భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలవేస్తున్న పలువురు



కేవీపీఎస్ ఆధ్వర్యంలో..



సిరికొండలో...

కేవీపీఎస్ ఆధ్వర్యంలో..

కంఠేశ్వర్ : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు నలవాల నరసయ్య మాట్లాడుతూ.. భగత్‌సింగ్ అమరవీరుడని తెలిపారు. ఆయన 'నా జీవితం దేశ సేవకే అంకితం కావాలని' ఇంటి నుంచి బయటపడ్డాడని తెలిపారు. సహాయ నిరాకరణ ఉద్యమంలో ఆకర్షితుడై జైల్లో ఉన్నప్పుడే 450 పేజీల డైరీ రాశాడని తెలిపారు. కార్యక్రమంలో జే నరసింహులు, డప్పు కళాకారుల సంఘం నాయకుడు పాల్గొన్నారు.

ఆధిపత్య ఆర్థిక దోపిడి వ్యతిరేకతయే నిజమైన నివాళి

బ్రిటిష్ ముష్కరుల ఉరి కొయ్యలను ముద్దాడిన స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్ దేవ్‌లకు నివాళులు అర్పించడమంటే బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆధిపత్య కార్పోరేట్ కాషాయకరణ ఆర్థిక దోపిడి విధానాలకు, సామ్రాజ్యవాద వ్యతిరేకతయే నిజమైన జాతీయత అని బహుజన లెఫ్ట్ ఫ్రంట్-బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్‌పి జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య సమర యోధులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోదీ నాయకత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆధిపత్య కార్పోరేట్ కాషాయకరణ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఉద్యమ శక్తులు మాత్రమే నిజమైన భారతీయ జాతీయ వాదులని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బనిలత, జిల్లా అధ్యక్షురాలు గీతాంజలి, బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్‌పి జిల్లా కన్వీనర్ కె.మధు, బిఎల్‌టియు నగర అధ్యక్షులు తిట్టే రాజు తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి : మండలంలోని మెంట్రాజ్‌పల్లి గ్రామంలో వాసరి సాయినాథ్ పివైఎల్ జెండాను ఆవిష్కరించారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జెపి గంగాధర్, ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి సాయరెడ్డి, సుప్రియ, బాబన్న, కాంగ్రెస్ మండల నాయకులు ధర్మగౌడ్, దుంపల నారాయణ, ప్రతాప్, మధు, సాయిలు, గంగారాం, బిల్ కలెక్టర్ షేక్ అసిఫోద్దిన్, మురళి, రాములు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టీయూలో..

భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో నూతన విద్యా విధానం 2020 రద్దుకై పోరాడాలని తెలంగాణ యూనివర్సిటీ పి.డి.ఎస్.యూ ప్రధాన కార్యదర్శి జయంతి యూనివర్సిటీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయంతి మాట్లాడుతూ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి యూనివర్సిటీ విద్యార్థులకు ఆదర్శం కావాలని అన్నారు. కార్యక్రమంలో టీయూ పి.డి.ఎస్.యూ నాయకులు రవీందర్, ఆకాష్, అనిల్, రాకేష్, అఖిల్, ఆదిత్య, అశ్విత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : భగత్‌సింగ్ స్ఫూర్తితో నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకించాలని పిడిఎస్యు ఏరియా ప్రధాన కార్యదర్శి డి.నిఖిల్ అన్నారు. కామ్రేడ్స్ భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవుల 93వ వర్ధంతి పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్‌లో శనివారం నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ వారిని ఎదురిస్తూ మా దేశానికి స్వాతంత్రం కావాలని, బ్రిటిష్ తెల్లదొరలు మా దేశాన్ని విడిచి వెళ్లాలని తెల్లదొరలకు వ్యతిరేకంగా నునుగు మీసాల 23 ఏళ్ల ప్రాయంలోనే భగత్‌సింగ్, రాజ్‌గురు సుకుదేవులు తమ విలువైన ప్రాణాలను లెక్కచేయకుండా బ్రిటిష్ వారిపై యుద్ధం చేశారని వారన్నారు. 2019వ సంవత్సరంలో బిజెపి ప్రభుత్వం తమ ఎన్నికల వాగ్దానంలో ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు గడిచి మరోసారి ఎన్నికలకు సంసిద్ధమవుతున్న యువకులను విస్మరించి వారి ఆలోచనలు మొత్తం మతం వైపు మళ్ళించి హిందుత్వ ఎజెండాతో మరొకసారి గద్దెనెక్కాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని ఇలాంటి ఆశలెన్నో పెట్టి గద్దెనెక్కిన ప్రభుత్వం యువతరాన్ని గంజాయి మద్యం డ్రగ్స్ మత్తులో ముంచేత్తుతున్నారని వారు ధ్వజమెత్తారు. కార్యక్రమంలో ఏరియా నాయకులు మహేష్, రవి, ప్రణయ్, నిఖిల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీవి ప్రజా వ్యతిరేక విధానాలు..

నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు, కార్మిక, విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని.. స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల అమరత్వ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వాన్ని ఎదిరించాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి, పివైఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు దాసు పిలుపునిచ్చారు. పట్టణంలోని మామిడిపల్లి భగత్‌సింగ్ విగ్రహం వద్ద ఆయన ప్రసంగించారు. ఈ స్మారక సభలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి సూర్య శివాజీ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.భూమన్న, పర్సపద్మారావు, అర్గుల్ మాజీ సర్పంచ్ జగదీష్, పి.డి.ఎస్.యూ మండల నాయకులు మనోజ్, రాహుల్, మనోజ్, పివైఎల్ ఆర్మూర్ మండలాధ్యక్షులు ఎస్ వెంకటేష్, లోకేష్, మమ్మద్, బివోసి నాయకులు రాజు, కాజా తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : భగత్‌సింగ్, రాజ్‌గురు, సుక్‌దేవ్‌ల ఆశయాలను కొనసాగించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా నాయకుడు సారా సురేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కామ్రేడ్స్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుక్‌దేవ్‌ల 93వ వర్ధంతిని పురస్కరించుకొని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల లేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) జిల్లా నాయకుడు సారా సురేష్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో, రాష్ట్రంలో యువతరం ప్రశ్నించకుండా మత్తులో ఉంచుతున్నారన్నారు. 2019వ సంవత్సరంలో బిజెపి ప్రభుత్వం తమ ఎన్నికల వాగ్దానంలో ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు గడిచి మరోసారి ఎన్నికలకు సంసిద్ధమవుతున్న ఉద్యోగల భర్తీ పై మాత్రం శ్రద్ధ కనబరచలేదన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ : షహీద్ భగత్‌సింగ్ 93వ వర్ధంతిని బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పీడీఎస్.యూ, ఐఎఫ్.టియూ, పిఓడబ్ల్యు, ఏ.ఐ.పి.కే ఎం.ఎస్, ఏ.ఐ.పీ.కే.ఎస్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ మాట్లాడుతూ.. నాడు జాతీయోద్యమ కాలంలో తన పోరాటాలతో తెల్లవారిని గడగడలాడించిన వీరుడు భగత్‌సింగ్ అని అన్నారు. 23 సంవత్సరాల చిరు ప్రాయంలోనే దాస్య సంకెళ్లను విడిపించడానికి ఉరికంబాన్ని ముద్దాడిన వీర కిశోరుడని కొనియాడారు. భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో మోదీ మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు బి.చందు, ఆర్.గంగాకిషోర్, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం బోధన్ మండల అధ్యక్షా/ కార్యదర్శులు పడాల శంకర్, సుల్తాన్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో..

కామ్రేడ్ భగత్ సింగ్ 93వ వర్ధంతిని బోధన్ పట్టణంలోని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఆర్.గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ.. భగత్‌సింగ్ దేశంలో బ్రిటీష్ సామ్రాజ్యవాద దోపిడీ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించారని అన్నారు. నేడు దేశంలో స్వదేశీ పాలకులే దేశ సంపదను కొద్దిమంది చేతుల్లో పెడుతున్నారని అన్నారు. మరొక వైపు దేశంలో ఫాసిజం పెరిగిపోయిందని, విద్యను మొత్తం కాషాయీకరించాలనే నేపథ్యంలో నూతన విద్యా విధానం 2020లో తీసుకుని వచ్చారని అన్నారు. విదేశీ యూనివర్సిటీలను, ప్రైవేటు యూనివర్సిటీలను దేశంలో ప్రవేశపెట్టి విద్యా వ్యాపారానికి ఒడిగట్టుతున్నారని దేశ పాలకులపై మండిపడ్డారు. విద్యార్థులు విదేశీ యూనివర్సిటీలో వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. అలాగే దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, ప్రశ్నించే గొంతులపై ఉపా చట్టాలను ప్రయోగిస్తున్నారని, ఎన్నికల నేపథ్యంలో నేడు సీఏఏ తీసుకువచ్చారని విమర్శించారు. కావున మోడీ మతోన్మాద, విద్యా రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భగత్‌సింగ్ ఉద్యమస్ఫూర్తితో పోరాటం చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సాయినాథ్, ఆకాష్, ఐఎఫ్‌టియు జిల్లా కోశాధికారి దాల్మల్కా పోశెట్టి, జిల్లా నాయకులు సుధాకర్, అరవింద్, ప్రశాంత్, మారుతిరావు, వినోద్, మంజుల, స్వప్న విద్యార్థులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలను సాధించుకోవాలి..

నవీపేట్ : స్వాతంత్ర్యం కోసం ఆత్మ బలిదానాలను చేసుకున్న మహనీయుల ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని జన వికాస్ సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు తెడ్డు పోశెట్టి అన్నారు. మండల కేంద్రంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్ వర్ధంతిలను పురస్కరించుకొని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంపదను దేశ ప్రజలకే అందించాలనే సంకల్పంతో బ్రిటిష్ సామ్రాజ్యంతో పోరాడి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉరికంబమెక్కిన మహానుభావులని అన్నారు. నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమ సమాజ స్థాపన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా నాయకులు రాజేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, జావిద్, హరినాం సింగ్, జనార్ధన్, పోసాని తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ : స్వేచ్ఛ భారతం కోసం చిరు ప్రాయంలోనే ప్రాణాలను తృణ ప్రాయంగా త్యాగం చేసిన విప్లవ యువకిశోరాలు షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల స్ఫూర్తితో యువత సమాజ శ్రేయస్సుకోసం పాటుపడాలని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య అన్నారు. సత్యశోధక్ పాఠశాలలో అమరులైన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల చిత్రపటాలకు ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ నర్సయ్య మాట్లాడుతూ.. నూనుగు మీసాల వయసులోనే స్వతంత్ర పోరాటంలో పాల్గొని తెల్లదొరల ఆగడాలను, అరాచకాలను అడ్డుకొని యావత్ భారతీయులలో చైతన్యం నింపి ఉరికంబాలను చిరునవ్వులతో ముద్దాడిన ఆ ముగ్గురు స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో చిరస్మరణీయులన్నారు. మహనీయులు ఆశయాల సాధనకు, సమ సమాజ స్థాపన ప్రతిఒక్కరం కృషి చేయడమే అమరవీరులకు నిజమైన నివాళి అర్పించడమని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.